
సమాధి



కొండల ప్రక్కనుంచి మెలికలు తిరిగి, అవి కట్టు దగ్గర దక్షిణంగా కిందికి ఉరుకుతోన్న పెంయేరు కొత్త ప్రవాహంతో ఉద్వేగాన్ని ప్రతిధ్వనిస్తోంది ఆ లోయల్లో. అది చీకటిరోజో, వెన్నెల రోజో చెప్పడానికి వీల్లేకుండా మబ్బులు ఆకాశాన్ని ఆవరించుకొని తాత్కాలికంగా కాళరాత్రిని చేసి, అసలే భయంకరమైన చీకటితో నిండివుండే ఆ లోయని ఇంక పరిపాలన కిందికి తీసుకొన్నాయి. చెముభూతాల్లా ఆవరించుకొంటున్న మేఘాలని చూసి రాపాడినాయి చెట్లు. కొండ తుప్పల్లోని జంతు ధ్వనులు వినబడకుండా చేస్తోంది జలపాతం. జలపాతానికి దక్షిణంగా ఆనుకొనివున్న చిన్న కొండగుహ పక్కన ఒదిగి జలలీనంగావున్న యాగశాలలో ఒక హరికేన్ లాంతరు ముస్తాబిన వ్యక్తిలా కొట్టాడుకొంటున్నది

యాగశాల మధ్యలో నిత్యాగ్నిహోత్రం రక్తవర్ణం ఆ పక్కనే పద్మాసనంలో కూచొన్న సాధువు గారి శరీరంమీద ప్రతిఫలిస్తున్నవి. జితేంద్రియత్వంలో అంతర్లీనంలో వున్నారు అగరొత్తుల ధూమమూ పరిమళాలని ప్రసరిస్తూ చేస్తోంది

'భగవాన్' అని పిలుస్తూ "వచ్చేశాను స్వామీ' అని సీతారామయ్య తడిసిన తలని తుడుచుకొన్నాడు. ఇద్దరు లాస్లీ ఆ చిరువెలుగుల్లో పంచె కావిరంగు యింకోలా కన్పిస్తోంది శరీరం ముడతలు పడింది. తల బవనారంగా నెరిసింది క్రాఫ్. 'కన్ను పొడిచినా కన్పించని చీకటి స్వామీ! రెండు మూడు చోట్ల కాలు జారింది' అని లాస్లీ విప్పి కాల్చుని తగిలించి, 'శివరాత్రిలా కాకుండే యీరోజు భంగు భళే తంగొచ్చినట్లు చేస్తానండీ' అని, కొంత మౌనం తర్వాత ' అసలు జరుగు అలాంటిది దొరికింది—అదృష్టంకొద్దీ' అన్నాడు యథాలాపంగా

అగ్నికి పక్కముంగా మేనువాల్చి చూస్తున్న యింకో సాధువుగారు యీరోజు కొలాబ్నమి చెప్పిన

విషయాలన్నీ విన్న తరువాత సీతారామయ్యమీద వున్న గౌరవం పోవడంవలన హెచ్చిన అసహనాన్ని దూరంగానే వుంచ ప్రయత్నిస్తున్నారు. వాతావరణాన్ని భయంకరం చేస్తూ, చల్లని సుళ్ళు గాలులు విజృంభించి యాగశాలని వణికించేస్తున్నాయి.

'శాల'కి ఉత్తరంగా అనుకొని గుహ. ఓ పక్క గోడకట్టి, తలుపులుపెట్టి యిల్లులా చేసారు. ఆ గుహలో అన్నపూర్ణ పీఠం స్థాపించారు. అలా గుహని స్థాపించినవారు జితేంద్రియులై ధుని దగ్గర పద్మాసనంలో కూచొన్న సాధువుగారు. దరినే పూలమాలాలంకృత త్రిశూలం నిలబడివుంది.

భంగు చేయడానికి ముందుగా, చలి తగ్గించుకొని ఉషారెక్కడానికి చిలుము నింపాడు. 'హరి ఓం తత్సత్' అని జలపాతంకి మించిన ధ్వనితో భగవాన్ సంస్మరణచేసి, అందంగా చిలుము వ్రేళ్ళల్లో పట్టి, పైకెత్తి, మదురుమీంచి పెదవులు దగ్గరకు తీసుకొచ్చి, కొంతసేపు మెల మెల్లగా పీల్చి విడుస్తూ ఆఖరిపట్టు గట్టిగాపట్టి మేను వాల్చిన సాధువుగారికి అందించాడు.

సీతారామయ్య విదల్చుకొని లేచి భంగుచేసే యత్నంలో వున్నాడు. గంజాయి మంచి దవడం వలన వాసనలు తెరలు కప్పుతున్నాయి. వర్షం పడుతోంది. గాలి కూడా కలవడంవలన ఆ శాలలోకి పదే పదే జల్లులు కొటుతున్నాయి. మేనువాల్చిన సాధువుగారి వెన్నుని జల్లులు తట్టి లేపుతున్నాయి.

జుత్తూ, గడ్డమూ బాగా పెరిగి, నెరసి, శరీరం కృశించివున్న సాధువుగారు చిలుము రుచి చూసి మళ్ళీ మేను వాల్చారు. చిలుము పీల్చినా, మేను వాల్చినా ఉదయపు జ్ఞాపకాల జల్లులు తగ్గలేదు. జల్లుల హెచ్చరికలకు తట్టుకోలేకపోతున్నారాయన.

సీతారామయ్య యీ ఆశ్రమానికి తనకంటె ముందునించీ వస్తున్నాడు. స్వామిగారికి ప్రియమైనవాడు కూడా. తమ ముగ్గురికీ సంబంధించి నంతవరకూ మంచివాడే. కొండమీద వున్నారు గాబట్టి యీ కుండపోత వర్షంగాని, పెళ్ళబికి వస్తోన్న వెల్లువగాని తమకేమీ కాదనుకోవడం అందువలన దాని అవసరం లేదనుకోవడం, పల్లెలోని పూరియిళ్ళలో నిలవిల్లాడే సంసారుల ఆశ గురించి ఆలోచించక పోవడం సంకుచితం—అదీ పూర్వాపరాలని ముడి వేస్తున్న మరణించని జ్ఞానం.

ఈ లోయని, గుహనీ స్వామిగారు నాలుగేళ్ళ క్రితం చూసారు. అప్పట్లో యీ లోయ జంతుభయంతో నిండివుండేది. ఈ గుహలో చిరుతపులులుండేవని పలువురి నమ్మకం. స్వామిగారు ఓ చిన్న పాక వేయించారు. పక్కనే వేసవిలో యింకిపోయే సెలయేరు. శాలకి పశ్చిమంగా చిన్న నుయ్యి తవ్వించారు అందుకే.

మందుల కుపయోగించే మొక్కలు, పూల మొక్కలు సంపాదించి నుయ్యికీ, శాలకీ మధ్య పాతిగ్గజాల పూలతోట పరచారు. శాలలో ఓ శుభ ముహూర్తాన హోమగుండం యేర్పాటుచేసి నిత్యాగ్ని పూజని ఆరంభించారు.

ఆ దీక్షతో చుట్టుప్రక్కల గ్రామస్తులలో కొంత సంచలనం రేకెత్తించి, తన కోరికను విన్నవించి, భారతీయ వైదిక సాంప్రదాయాలని పునః స్థాపించమని కోరారు. తత్ఫలితమే యీ పాక—యాగశాలగాను, గుహ—గుడిగాను మారడం.

ఆ జనంకి యాగమంటే అర్థంకాదని, తన కృషి వృథా అవుతుందనీ రెండేళ్ళ తరువాత స్వామిగారికి అర్థమయిన వెంటనే గుడిలో అన్నపూర్ణను స్థాపిస్తానన్నారు. అలాగేనని ప్రజలు కూడా అంగీకరించడంతో ఆ పీఠాన్ని ఓ పర్వదినంనాడు, భారీ యెత్తున అన్నదానాలతో స్థాపించి దాని అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. అలాంటి సమయంలో తనకున్నది కొంత సహాకరిస్తూ, అంటుకొన్నవాడు సీతారామయ్య. తర్వాత దినాల్లో యీ సాధువుగారు వచ్చారు.

శాలలోకి వర్షపు జల్లులు కొట్టడంతో, తడిసిపోవడంవలన సాధువుగారు లేచి, హరికేన్ దీపం ప్రక్కనవున్న పడక కుర్చీలో కూచొని, బల్లమీది పుస్తకాన్నొకదాన్ని విప్పారు అక్కడవున్న ఆ ముగ్గురిలోనూ సాధువుగారు జ్ఞాని. ఆ విజ్ఞానం నొప్పులు యింకా తగ్గక బాధ పెటుతున్నాయిపుడు. సంస్కృతాంధ్రాంగ్లాలలోను, తమిళంలోను విద్వాంసులు వేదాలు, స్మృతులు మొదలుకొని—ప్రపంచ రాజ్యాంగాలు—పరిపాలనాధోరణులు వరకు మాటాడగల పరిపూర్ణులు. అక్కడ బల్లమీదవున్న కొద్ది పుస్తకాలూ ఏవో అనుకొంటున్న నిరక్షరాస్యజనం యింకా గుర్తించలేదు వాటి ప్రాశస్త్యాన్ని.

అంతటి సాధువుగారు కూడ అన్నపూర్ణ కావిడి భుజంమీద వేసుకొని, గంటలు గణ గణ మ్రోగుతోంటే, ఆ చుట్టుప్రక్కల రెండు మూడు గ్రామాలు శంఖనాదంతో పవిత్రంచేసి, తిరిగి భిక్ష తెచ్చి అన్నపూర్ణ పూజలు చేస్తున్నారంటే, స్వామిగారిలోని మహాత్మ్యంనీ, యీనాటికి సాధువుగారు తన జీవితంలోకి వరంగా, బాధ్యతగా తెచ్చుకొన్న ఓర్పునీ, తనకు అర్థమయిన సత్యం పరిపూర్ణతనీ ఆలోచించాల్సివుంటుంది.

మాలచ్చిమి గురించి సాధువుగారు ఆలోచిస్తున్నారు. ఆ కావ్యంలో ప్రధానపాత్ర సీతారామయ్యది. మాలచ్చిమి అతని పాదసేవాభాగ్యానికి నోచుకున్న సేవకురాలు. ఆమె తన నాలుగు పుష్కరాల జీవితంలో ముప్పాతిక తన ప్రభువు కోర్కెలకీ, సుఖాలకీ, గౌరవాలకీ వినియోగించి యిపుడు కుమారునికీ, తండ్రికీ మధ్య వుంది, స్వర్గానికీ, భూమికీ మధ్య వున్నట్టు. ఆమె కళ్ళు చుట్టూ యేర్పడిన నల్లని నీడల్లో పేరుకొన్న వ్యథా మాలిన్యం, చూపుల్లో కన్నీరు, వాక్కులో అంతిమ త్యాగాలతో నిండిన సాహసం, భర్త అంగీకారంకోసం ఆమె రోదన కుంగదీస్తున్నాయి సాధువుగారిని. అక్షరాలమీద మనసు నిలుపుకోవాలనుకొంటున్న తన మనసు మాలచ్చిమితో నిండిపోతోంది.

సాధువుగారు వాలు కుర్చీలో నడుమువాల్చి నిట్టూర్చారు. ఈ నిట్టూర్పులు జీవితంలో లేకుండా చేసుకోవాలనే తన యత్నం యీదినం మరోసారి పరాజయమయింది.

శేషజీవితాన్ని కరుణతో వెలిగించుకోవాలని, సేవకి అంకితం చేసుకోవాలనీ అనుకొన్న తన ధ్యేయానికి వెనక నుయ్యి, ముందు గొయ్యి.

హింస. . . . క్రౌర్యం. . . .

ఏ బంధాలనించి విముక్తుడయిపోయి, యీ లోయలోని జంతుభయవలయంలో, జ్ఞానం, సమాధిలోవుండే మెట్టుమీద అడుగుమోపాడో—ఆ అనురాగాల ఆకర్షణలో చీకటి చిత్రహింస యింకా విడిచిపెట్టలేదు

పూలతోట. తను పువ్వు కాకూడదు. తుమ్మెదా కాకూడదు. సూర్య చంద్ర తారకలూ కాకూడదు. వాయువాకాశాలూ కాకూడదు. తీర్థమూ కాకూడదు. అవన్నీ పరిపాలిస్తే తను ప్రేక్షకుడవాలి. స్వార్థమూ వద్దు. పరమార్థమూ వద్దు. ఈదినం పెంచడం రేపు తెంచడం తనకి వద్దు. ఈ క్షణం మురిసిపోవడం, రేపు మరచిపోవడం—ఊహూ! ఈనాడు స్వీకారం—మరునాడు తిరస్కారం—భగవాన్—వద్దు. నాలోని చేతన సన్నుగా నిలవడానికే వుపయోగించనీ—భగవాన్ !

మేఘం బరువు మోస్తో వచ్చింది. కన్నీరు కురిసింది. కాని యీ పర్వతం కరగదు. పోనీ కరగలేదు. ఆ చల్లదనమూ—ఆ చిలకరింపూ అనుభవమైపోయి ఔన్నత్యం యేర్పడింది

గతం సాధువుగారికి ప్రత్యక్షమయింది. తనకు తల్లి వుంది. తండ్రి వున్నాడు. పెరిగాడు. ఆ యిద్దరూ లేరు. మూడోది వుంది. నాలుగోవాడు తయారయాడు. పెరిగాడు. కృశించిపోయే దగ్గరికి. ఒకడు చిన్న—కొత్త—అయినవాడు తరిగాడు. మూడోది పోయింది. అతనికి మిగిలింది ఆ చిన్న చరిత్ర. అందులోని పాత్రలూ, రూపాలూ, నటనలూ, సంభాషణలూ, సన్నివేశాలూ. అప్పటినుంచి తీర్థయాత్రలు—సన్యాసం — అన్వేషణ—చీకటిలో, చలిలో, స్నత్యంలో, అగాధంలో.

సీతారామయ్యకు అన్నీ వున్నాయి. కూతుర్ను కాపరంలో వున్నారు. కొడుకు ఉద్యోగంలో వున్నాడు. వ్యక్తిత్వాన్ని పెళ్ళినాడు ముప్పయ్యారేళ్ళ దూరంలో మరచిపోయి, హిందూధర్మాలతో, ఆచారాలతో మలచబడిన భార్యయి, తల్లిగా మారి, యీనాడు యిల్లాలయి మిగిలిన మాలచ్చిమి వుంది. పదెకరాల ఆస్థి వుంది. సమాజంలో గౌరవించే స్థానం వుంది.

మేనేజర్:-(గుమాస్తాతో) ఏమయ్యా! అన్ని భాషలూ మాట్లాడ్డానికి రావాలంటే ఏం చెయ్యాలి?

గుమాస్తా:-వెంటనే ఉద్యోగానికి రాజీనామా యిచ్చి హోటల్లో సప్లయర్‌గా చేరాలి సార్ !

ఎస్. అప్పారావు (తుంగభద్రా డామ్)

అలాంటి సీతారామయ్య యీ సన్యాస సహచర్యం యిలా గుండెలు కొండలు చేసుకోవడం ససేమిరా సాధువుగారికి సహించడం లేదు

అరుదుగా కొండల్లో ఉరుములు ప్రతిధ్వనిస్తున్నాయి మెరుపులు చూపులను కొరుకుతోన్నాయి ' జల్లుల తుంపర్లు గాలితో రాలుతున్నాయి కొండమీంచి జారుతోన్న నీరు శాలలోకి పురకకుండా పునాది గోడ ఆపుతోండగా, తూర్పుగా సెలయేర్లో, వెర్రిగా పిలుస్తూ, కలుస్తోంది.

సాధువుగారిలో భిన్నవాదాలు రేగుతున్నాయి. సీతారామయ్యకు బుద్ధులు చెప్పాలని అణగారిన ఓ శక్తి మూలుగుతోంది అది చెప్పాల్సిన విధం తెలీడంలేదు అంతలోనే అతనిలో మార్పు కలుగుతోంది తనెవరు? చెప్పడమేమిటి? చెప్పుతున్నదెవరికి? ఎందుకు? అన్నీ చెప్పేవాడూ, చేయించేవాడూ తనా? అందుచేత సాధువుగారు మళ్ళీ మౌనం వహిస్తున్నారు తనలోంచి ప్రాపంచికజ్ఞానం కొనవూపిరితో చిగురిస్తోంది

ఈదినం మాలచ్చిమి పూజాపళ్లెరంతో వచ్చి తన అచంచలతని కరిగించింది ఆమె మాట మాధుర్యంలో మాతృత్వం పాలు యెక్కువయి తనని అల్పజ్ఞుణ్ణి చేసేసింది

కొడుకు—

తండ్రి గడప తొక్కననడంతో అసలు సీతారామయ్యలో మొదటి మార్పు కలిగి వుండొచ్చు కొడుకు మహమ్మదీయ వనితని పెండ్లాడడంతో సంఘంలో విలువ దెబ్బతిని, ఆస్తిని కూతుళ్ళకు రాసేసి, చిల్లర సన్యాసులతో కూడి యీ గంజాయాది అలవాట్లతో విస్మృతి కోరాడేమో! కాని వేలాది దివాల స్మృతులు యెలా విస్మరించాడో యిపుడు అర్థంకాని కొన్ని విషయాల్లో ఇదివకటి

'నీవే చేశావు మాలచ్చిమీ నిన్ను నరికినా పాపం లేదు' అని మాతృప్రేమని నిర్లక్ష్యించి భర్త ఉరిమిన రోజున తను చనిపోయుంటే యీ కష్టాలేవీ వుండేవికావని రోదిస్తుంది

మాలచ్చిమి కుమారుడు అర్థరాత్రివచ్చి, 'నన్ను నమ్మి తల్లినీ, తండ్రినీ, ఆస్థినీ, బంధువులనీ విడిచి వొచ్చేసింది నేను మోసం చేయాలంటే చచ్చిపోవాలమ్మా' అని కన్నీటితో పూజించి, పాద ధూళి ఫాలాని కద్దుకొన్నపుడు ఆమె వేదన పెదవులిూ పెకలలేదు


తనకు చూపించడానికి కోడలిని పొరుగూరు, ఎవరికీ తెలీకండా చాటుగా తెచ్చినపుడు, యవ్వన పరిమళాలతో పెరిగిన దేహాన్ని చూసి, తనకు తెలీని యే పాత రోజుల అవ్యక్తఛాయల్లోనో నిలబడి, కరుణలతో కరుగుతోన్న కళ్ళని చూసి భగవంతుని మనసునిండా నింపుకొని ఆశీర్వదించింది

సాధువుగారు సీతారామయ్య భంగు నూరపడం ధ్వనితో చలించారు భంగు యెంత నూరిపితే అంత మత్తు, రుచి వస్తుందని చెపుతారు. సీతారామయ్య యింకోవిధంగా ఆలోచించడంలేదు. భంగు వాసనలతో, రంగులతో రుచి వూహిస్తూ, చెయ్యాల్సినవన్నీ క్రమం తప్పకండా నిదానంగా చేస్తూ, తన వోర్మిని ఆవిధంగా వినియుక్త చేసుకొంటున్నాడు ఆ చిన్న సంఘటనచాలు సీతారామయ్య అమాయికత నించి పుట్టి పెరుగుతున్నా దను కోవడానికి


కోడలు గర్భవతి అయిందని అక్కడనుండి వచ్చిన ఓ మనిషి చెప్పిన రోజునుండీ ఆమె పరిస్థితి అగమ్యముగా వుంది ధైర్యంచేసి పురుడు పోయడానికి తెచ్చుకోవాలని ఆమె బాధ. అయితే ఆయన ఊ అనాలి. సీతారామయ్య ఉహూ అని కళ్ళెర్రజేస్తాడు అందుకు ఆమె భయం ఆ విషయం భర్తతో మొరపెట్టుకొనే ధైర్యం హిందూ సమాజం ఆమెకి ప్రసాదించని దురదృష్టానికి పర్యవసానంగా సాధువుగారితో ఉదయం చెప్పుకొంది— పాదాలని చూస్తూ

సాధువుగారు అభయమిచ్చారు— చెప్పినవన్నీ విని అప్పుడనుకోలేదు—ఈ విషయం చెప్పడంలో యింత కష్టం వుంటుందని సీతారామయ్య తన మాట ధిక్కరించలేడని నమ్మకముంది తన మాటకి యెదురు ప్రశ్న కూడా వేయలేని బలహీనుడు తన దగ్గర—అన్న విషయం కూడా సాధువుగా రెరుగును కాని తన రక్షణకి భద్రత లేదని తెలిసినపుడు పిల్లికూడా కళ్ళు పీకడానికి వురుకుతుంది కప్ప కరుస్తుంది

సీతారామయ్యా! పూలేరు— దండగుచ్చు చందనం తీయ్ గుడి కడుగు శాల వూడ్చు కర్రలుతే పొయ్యి వెలిగించు భోగంకోసం వంట చెయ్ పొరుగూరు వెళ్ళి ఫలానా ఫలానా తీసుకోరా అన్నీ చేస్తాడు— అవసరమొస్తే ఎక్కడో దాచుకొన్న తన వ్యక్తిత్వం రక్షించుకోవడంకోసం యెన్నిదగ్గర్లన్నా మనిషి బానిసయిపోతాడు ఆ వ్యక్తిత్వానికి సంబంధించిన దగ్గర యితరులు ఆగి తలవంచనపుడు ప్రమాదాలు వస్తాయి అందుకు యీనాడు సాధువుగారు తను మాలచ్చిమికి యిచ్చిన అభయంగురించి పూర్వాపరాలు ఆలోచిస్తున్నారు



## తెలుగు పత్రికలన్నిటిలో 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' సర్క్యులేషన్ అధికమైనది




# సమాధిలోంచి లేచిన జ్ఞానం

'పరవాలేదమ్మా. అన్నీ చెబుతాలే బాగానే జరుగుతాయ్' అని మాలచ్చిమికి ధైర్యమిచ్చినపుడు పరమానందసంభరిత అయిపోయి, ఆనందాశ్రువులు తుడుచుకోవడం చూసిన సాధువుగారు, తన విధినిర్వహణకోసం మళ్ళీ మళ్ళీ ఆలోచిస్తున్నారు.

వర్షం తగ్గింది గాలి హెచ్చింది శాల వూగుతోంది పాతపడింది శాల. పుచ్చిపోయి విరిగిపోయాయి కొన్ని కర్రలు. ఒరిగిపోయింది. ప్రమాదం లేకండా అడ్డంగా కొయ్యిలు నిలబెట్టి పైకప్పుని నిలబెట్టారు. సాధువుగారు లేచి గాలికి పడిపోవడానికి వీల్లేకండా యింకోకర్ర, పశ్చిమపక్క, దక్షిణచూరుకి దన్నుపెట్టారు. ఈ శాలతో తమ కార్యంకాదు తమ సౌకర్యంకోసం కాక ఆశాలకోసం తమ శక్తి వృధా అవుతోంది. అక్కడా మానవుడికి మిగులుతున్నది పరాజయమే. కొత్త పునాదులు వేశారు. భవనం కావాలి. నిర్మాణానికి యింకోశక్తి కావాలి. ప్రజ ఉత్సాహం, త్యాగం కావాలి. అదే లక్ష్యంతో స్వామిగారు విభూతితో అలంకరించుకుని, అరుణిమల అగ్నిదరి నిశ్చలులై, సత్యాగ్రాహిగా కూచున్నారు.

చిన్న జ్వాల నీలంగా పైకెగసి నాట్యం చేస్తోంది. నివురు రాల్తోంది. ఉష్ణం ఓ పక్క సాధువుగారిని హింసిస్తోంది. అయినా ఆయన లక్ష్యం నిర్వికల్పమై, జపమాలాలంకృత హస్తాలతో, జితేంద్రియత్వంతో ఆసీనులయ్యారు. మెడలో వక్షస్థలంమీదుగా వ్రేలాడుతోన్న రుద్రాక్షమాల పక్కనే కమండలం

'భగవాన్. . . . భగవాన్. . భగవాన్. . . ఓం ఓం ఓం' అని ప్రణవం ప్రతిధ్వనించ వినదించి, సీతారామయ్య నిప్పుకి భంగు నైవేద్యం సమర్పించి, స్మరించి, ఓంకారం పునరోచ్చరించి సేవించాడు. ఆ నిగనిగలాడే నిప్పులో ఆవిరైపోయింది సీతారామయ్య వేసిన నైవేద్యం. శనివారం—సాధువుగారికి. స్వామిగారిని భంగం చేయరాదు

కెంపురంగు చీర కట్టుకొంది. పసుపు శరీరం నిండా పూసుకొంది వదులు జుత్తు ముడి వ్రేలాడుతోంది ఎంతటి మహాత్ముడైనా అనసూయలా పిల్లలని చేసేసే ప్రవర్తన. వంగపండు రంగు శరీరం—సన్నగా అమ్మ. కావ్యాల్లో చదివిన అన్నపూర్ణ ఆమె.

క్రమంగా ప్రకృతి కాంతివంతమయింది. సెలయేర్లో చంద్రికలు ప్రవహిస్తున్నాయి. పొలాల్లో తేలిన నీళ్లల్లో నక్షత్రాలు మెరుస్తున్నాయి. మేఘాల చీకటి వెన్నల్లో కరిగిపోయింది.

సీతారామయ్య సాధువుగారికి ఎదురుగా కింద చాపమీద కూచొని, 'యీ ప్రవాహం వేసవిలో కూడా యిలానేవుంటే యెంత బావుణ్ను స్వామీ' అన్నాడు. మత్తు కమ్మలేనట్టుంది కనురెప్పలు యింకా బరువు కాలేదు.

చేతిలోని పుస్తకం సాధువుగారు పక్కబల్లమీద

పెట్టారు. ఏం జవాబు చెప్పలేదు. విన్నట్టు గ్రహించాడు సాధువుగారు మాటాడలేదంటే, అతనన్నమాట బరువైనదని, ఆలోచిస్తున్నారని సీతారామయ్య అభిప్రాయం

'ఏమిటో ఆ పరమేశ్వరుని విలాసం—ఇంకి పోతుంది కొన్నాళ్ళు ఒడ్డు లొరుసుకు ప్రవహిస్తుంది కొన్నాళ్ళు. మురికై కంపుకొటుతుంది మరికొన్నాళ్ళు' అతీతశక్తి చర్చాధోరణిలో అన్నాడు,

సాధువుగారు సత్యతత్వచింతలో వున్నట్టు మౌనాన్ని అర్థం చేసుకొన్నాడు సీతారామయ్య

ప్రవహిస్తోంది—

ఈ నవ వెల్లువ ప్రమాదంగా, బురదతో, క్షాళన చేస్తో వస్తుంది. ఇది ఉపకరించదు శక్తి వంతమే అవనీగాక.

జలపాతంపాట—

కాని క్రమంగా నిర్మలమవుతుంది. స్వచ్ఛమవుతుంది. ఈ ఉద్రిక్తం తగ్గుతుంది మాత్ర త్వంలో నడలూ, హొయలూ.

మత్తెక్కిన తాగుబోతులా నక్కలు ఊళలు వేస్తున్నాయి.

నీరింకిపోతుంది. దుర్గంధం పేరుకొంటుంది. అందులో పురుగులు కదులుతాయి.

లోకం నల్లని మేఘాలు ఆవరించి భయపెట్టి వప్పపెట్టి కడిగేస్తాయి.

'మాలచ్చిమికి కొడుకంటే ప్రేమ కాని కొడుకు మాలచ్చిమి పరువూ ప్రతిష్ఠ ఏముంచాడు? జాతీ, నీతీ యేం నిలబెట్టాడు—స్వామీ!

తులసివనంలో గంజాయిమొక్క పెరిగింది!

భర్త వోరారా మాలచ్చిమీ అని పిలవడం ఆమె వరంగా స్వీకరిస్తుంది.

'కులవిద్యకు సాటి లేదన్నారు పెద్దలు. ఎప్పుడు దాన్ని కాదన్నాడో వాడు భ్రష్టుడే. తురకల కూడు తిన్నాడు. నా కళ్ళెదుటపడుంటే బలిద్దును' మత్తులో వస్తున్నట్టున్నాయి మాటలు. సాధువుగారు వింటున్నారు. కొన్నిదగ్గర్ల బాధ కలిగిస్తున్నాయి. తనూ తురకల కూడు తిన్నాడు! అందుకు.

బాధ—సంతోషం—వద్దు అని హృదయాన్ని తేలిక చేసుకొంటున్నారు సాధువుగారు.

'కూతుళ్ళిద్దరూ కళ్ళు పండుగ్గా కాపరాలు చేస్తున్నారా—మాలచ్చిమికి ఆ సంతోషముండొద్దూ ఆస్తి వాళ్ళపేర రాసేస్తానంటే లంకణాలు చేసింది పోపొమ్మని రాసేశాను '

పరిత్యక్తసుతుడు కర్ణునికోసం విలపించే కుంతి జ్ఞాపక మొచ్చింది—సాధువుగారికి భగవాన్ చెడిపోతున్న తన బిడ్డలకోసం పరితపించినట్టు తల్లిప్రేమ అన్వేషిస్తుంది

'పుట్టిన్నాడే చచ్చాడనుకొంటాను స్వామీ—చనిపోతే యేం చేసేవాడిని స్వామీ?'

క్షణం తలవంచేవాడేమో!

'ఆనాడు చనిపోయినా సంతోషిద్దును ఈ కులాన యీ బాధలు, లోకంలో యీ అవమానం పడాలని భగవాన్ రాశాడు—స్వామీ—రాశా డా భగవంతుడు '

సాధువుగారి ఆలోచనలు సీతారామయ్య పేలాపనలకి కదులుతున్నాయి ఆ బాటలో నడుస్తున్నాయి

మానవ మమతల్లోకి యింత మాలిన్యం, అనహనం యెలా వచ్చి కలిసాయి? కొడుకు స్వతంత్రంగా జీవించడం తప్పా? యవ్వనంలో తనకి కావలసిన సుగుణాల యవ్వనాన్ని కోరుకోవడం తప్పా?

ఉద్యోగానికి వెళ్ళడం—కొత్త వాతావరణంలో తిరగడం

"ఈశ్వర అల్లా తేరేనామ్
సబ్‌కో సన్మతి దే భగవాన్"

పాటలు పాడడం—మంచినంతా వెతికి పూల తోట వేసుకోవాలనే సాహసం—యివన్నీ యెక్కడ వీగిపోయి బలైపోతున్నాయి?

సంకుచిత సరిహద్దులకి
సనాతనత కంపుకి.

విశ్వంవేపు పెరగని స్వార్థార్థంలో పరిభ్రమణానికి

---

హాస్టల్ మేనేజరు:- [హాస్టల్ వరండా ప్రవేశించి నేలపై పడివున్న సిగరెట్టు ముక్కను చూసి, కోపంతో, అప్పుడే అటువెళ్తున్న ఒక విద్యార్థిని గమనించి పిలిచాను. ఆ విద్యార్థి రాగానే, మహా కోపంతో సిగరెట్టు ముక్కను చూపిస్తూ] ఎవరిదీ?

విద్యార్థి:- (వినయంగా) నాది కాదండి. కావాలంటే తమరు తీసుకోవచ్చు.

మాడవ నిత్యానందం, (ఫుదిపట్ల)

---

కారణాలు తెలుసుకొని, చెప్పి, హితబోధ చేయాలనిలేదు. తన మౌనం అతనిలో అశాంతి జ్వాలల వెల్గించి కలుషాన్ని కాల్చగలదని నమ్మకం

చల్లగాలి స్వచ్ఛ స్వేచ్ఛాలను చల్లుతోపోతోంది. రాత్రి నిశ్శబ్దంతో, నిద్రతో, మైమరచిపోయింది జలపాతం అర్థంకాని సంగీతాన్ని విన్పిస్తోంది ఆ సంగీతానికి యే క్రూరజంతువులు తలలూపుతున్నాయో—పరవశంతో ఏమో. లేక మీనాలు విశ్రాంతి నెరగని నృత్యంలో లీనమయాయో!

* * *

వర్షం కడిగిన ప్రకృతి హరితవర్ణంమీద, తూర్పు దిక్కు పగడాల రాసుల క్రిందినించి సువర్ణ చ్ఛాయలు కరిగి కురుస్తున్నాయి. నెమలి లేచి, ప్రార్థన చేసి, చెట్టుక్రింద విప్పారినచంద్రికలతో నర్తిస్తోంది

స్వామిగారు పూజ చేస్తున్నారు. సాధువుగారు సెలయేర్లో స్నానంచేసి సూర్యవందనం చేస్తున్నారు సీతారామయ్య పూలు కోస్తున్నాడు.

కొండ మలుపు దగ్గర, సుమారు ఫర్లాంగ్ దూరాన పశ్చిమంగా నలుగురైదుగురు మనుషులు చేరి కేకలు వేస్తున్నారు అరగంటలో అక్కడ జనం రద్దీ హెచ్చింది

యాగశాలవద్దకి పాలవాడు వచ్చాడు సీతారామయ్య పాలు తీసుకొని "ఏంట్రా అది—అక్కడా జనం?' ప్రశ్నించాడు.

'ఎవరో శవం బాబూ. వయసుగడిచిన మనిషే. తేలొచ్చి చెట్టుకి టికుక్కవడింది. ఆడమనిషి. వొంటిమీద గుడ్డన్నాలేదు బాబూ' అన్నాడు బాధపడుతూ

సీతారామయ్యకి భయమేసింది ఆడమనిషి. వయసుగడచిన మనిషి. ఎవరు? తన మనసులో నీడ. ఆడమనిషి. పాలక్కడ విడచి పరుగెత్తాడు పాలవాడు ఆశ్చర్యపోతున్నాడు. తడివస్త్రాలతో వస్తోన్న సాధువుగారు 'పిచ్చాడిలా పరుగెడతాడేం' అని చిన్న పిల్లాడిలా నవ్వుతున్నారు అతనలా జారుతో గట్టంబడి పరుగెత్తడం, చూడడం అదే ప్రథమం అక్కడ భాష అర్థంకాక పాలవాడు కావిడి మోసుకొంటూ వెళ్ళిపోయాడు

చెట్టుకింది నెమలికి యీ ప్రపంచంలోని బంధాలేమీ తెలీలేదు. ఆహారం వెతుక్కొంటోంది. స్వామిగారు పూజ ఆరంభించారు సాధువుగారు గుహ తలుపు తెరచి కడుగుతున్నారు

మెల్లగా, బరువుగా అడుగులు వేసుకొంటూ, చూపులతో పాదాలని కట్టి వస్తున్నాడు. అతనిలో లోకంలోని వెలుగు మనసులో చీకటయింది అంతరీక్షణ ఆరంభమయింది అశాంతి రగిలింది

'ఆ కోళ్ళని కోళ్ళలా వుండనీయండి అవి పోట్లాడుకొన్నా పరవాలేదు పేరు పెట్టి, కత్తులు కోళ్ళకి కట్టి, విడదీసి ఉషారెక్కించి విడవద్దు రక్తాలు కారి, నరుక్కుని పౌరుషంతో చస్తాయి అంతే యీ మతాలు కూడ' అని యెప్పుడో ఓ సాధువుతో స్వామిగారు చెప్పిన విషయాలు ఇప్పుడు రింగుమంటున్నాయి సీతారామయ్య చెవిలో

'ఎవరో ఒక ఆడమనిషి నీటిలో దూకి చనిపోయింది స్వామీ!'

'ఆహా' అన్నారు సాధువుగారు

ఏ ఆశ్చర్యమూ ధ్వనించకపోవడం వింతనిపించింది.

పూవు పూసిందంటే సంతోషపడతావు ఆ చుట్టూ ఆ లావణ్యాన్ని చూపులతో తాగుతో తిరుగుతావు మరునాడు వాడి రాలిందంటే ఏడ్చి కృంగిపోతావు అదీ నీ బలహీనం—కాని అదే బ్రతుకు

ఆ మాటలు యెవరూ చెప్పలేదు అక్కడి మౌనం అలా ధ్వనించింది నిశ్శబ్దానికి భావవ్యక్తీకరణ శక్తి వుంది ఆ సమాధినించి జ్ఞానం నిద్రమానిలేవాలి.

'ఇంటికెళ్ళి మాలచ్చిమిని చూసొస్తానండీ' అన్నాడు. ఆ మాటలు మరుగున చూడాల్సిన వ్యక్తులు యింకా వున్నారు.

స్వామి తలూపారు

సీతారామయ్య తొందర తొందరగా నడుస్తున్నాడు. ★